ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

5 జనగామ
ఆదివారం 11 ఫిబ్రవరి 2024

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
16 వసంతాలు దిగ్విజయంగా పూర్తిచేసుకొని 17వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా మాకు సహకరించిన చిట్ సభ్యులకు, మార్కెటింగ్ మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతాభివందనాలు..
రామమ్‌లో పొదుపు మీ అభివృద్ధికి మలుపు
Estd: 2008
రామమ్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
బన్న సుధాకర్ చైర్మన్ సెల్: 9989655656
6-2-252, మొదటి అంతస్తు, తిరుమల కాంప్లెక్స్, విజయటాకీస్‌రోడ్, హన్మకొండ. ఫోన్: 0870-2455656
శ్రీరామోజు గిరిబాబు మేనేజింగ్ డైరెక్టర్ సెల్: 9949044564
రామమ్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ & స్టాఫ్


స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మినీ లెదర్ పార్కు

ఆశల బడ్జెట్!

- జిల్లాలో లెదర్ పార్కు ఏర్పాటుకు అడుగులు
- రూ. 2 లక్షల రుణమాఫీపై ప్రకటన
- గురుకులాలకు సొంత భవనాల నిర్మాణం
- నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లు
- బడ్జెట్‌లో పేర్కొన్న మంత్రి మల్లు భట్టి విక్రమార్క

జనగామ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కొత్త ప్రభుత్వం ప్రజలకు కొంత మేర ఆశలు కల్పించింది. అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో రైతులు, ఇతర వర్గాలను మెప్పించే విధంగా బడ్జెట్‌కు రూపకల్పన చేసింది. జనగామ జిల్లాకు సంబంధించి ప్రత్యేకంగా ప్రస్తావన రానప్పటికీ పరోక్షంగా జిల్లాకు లబ్ధి జరగనుంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. కాగా.. రాష్ట్రంలోని కరీంనగర్, జనగామ జిల్లాలో లెదర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలని ఇటీవల కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కలిసి విన్నవించారు. ఈ క్రమంలో శనివారం నాటి బడ్జెట్ ప్రసంగంలో రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పడంతో జనగామ జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది.


అసెంబ్లీలో బడ్జెట్‌పై ప్రసంగిస్తున్న ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క

ఎట్టకేలకు లెదర్ పార్కుకు మోక్షం..

భట్టి విక్రమార్క ప్రకటనతో స్టేషన్‌ఘన్‌పూర్‌లో లెదర్ పార్కు ఏర్పాటుకు అడుగులు పడనున్నాయి. ఆయన తన ప్రసంగంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రస్తావన తీసుకురాలేదు. కానీ స్టేషన్‌ఘన్‌పూర్‌లో మెగా లెదర్ పార్కు ఏర్పాటు డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో తోలు పరిశ్రమను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 2002లో అప్పటి టీడీపీ ప్రభుత్వం మినీ లెదర్ పార్కును ఏర్పాటు చేసింది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి, నమిలిగొండ గ్రామాల మధ్య 25 ఎకరాల్లో మినీ లెదర్ పార్కును ఏర్పాటు చేశారు. ఎకరం విస్తీర్ణంలో రేకుల షెడ్డులో భవనాన్ని నిర్మించారు. అంతకుముందుగానే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఔత్సాహికులకు తోలు ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇప్పించారు. కానీ మినీ లెదర్ పార్కు ప్రారంభం కాకపోవడంతో శిక్షకులతో పాటు శిక్షణ తీసుకున్న వారు సైతం ఖాళీగా ఉండిపోయారు. 22 ఏళ్లు గడుస్తున్నా లెదర్ పార్కు ప్రారంభం కాలేదు. కాగా.. ఘన్‌పూర్‌లో మినీలెదర్ పార్కు స్థానంలో మెగా లెదర్ పార్కును ఏర్పాటు చేస్తామని 2020 డిసెంబర్‌లో అప్పటి మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కానీ అమలుకు నోచుకోలేదు. తాజాగా అసెంబ్లీలో చేసిన ప్రకటనతో ఘన్‌పూర్ ప్రజల చిరకాల వాంఛ నెరవేతుందని భావిస్తున్నారు.

రుణమాఫీపై హర్షం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. రుణమాఫీ అమలు జరిగితే జనగామ జిల్లాలో దాదాపు 60 వేల నుంచి ఒక లక్ష వరకు రైతుల రుణాలు మాఫీ అయ్యే అవకాశం ఉంది. జిల్లాలో సుమారుగా 1.60 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకున్నారు. ఇందులో రూ.2 లక్షల లోపు రుణమాఫీకి అర్హత ఉన్న వారు 60 వేల మంది ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఇళ్ల నిర్మాణం..

పేదలకు ఇంటి నిర్మాణం కింద నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. జిల్లా పరిధిలో జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలు ఉండగా వీటి పరిధిలో 10,500 ఇళ్లు రానున్నాయి. ప్రభుత్వం మంజూరు చేస్తామన్న ఇళ్ల కంటే అర్హులైన పేదలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ లెక్కన నియోజకవర్గానికి 3500 ఇళ్లు సరిపోవని పలువురు అంటున్నారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు కట్టించి ఇవ్వాలని పేదలు భావిస్తున్నారు.

గురుకులాలకు సొంత భవనాలు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మిస్తామని ఆర్థిక మంత్రి భట్టి ప్రకటించారు. దీనికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ గురుకులాలకు రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకులాలకు రూ. 250 కోట్లు, బీసీ గురుకులాలకు 1546 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈక్రమంలో జిల్లాలో 8 బీసీ, 5 ఎస్సీ, ఒక ఎస్టీ గురుకులం నిర్మాణానికి నిధులు రానున్నాయి. దీనిపై విద్యార్థి సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రుణమాఫీ నిర్ణయం ఆనందదాయకం

- కామిడి సురేందర్‌రెడ్డి - యువరైతు, వనపర్తి



కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల వ్యవసాయ రుణాల మాఫీ ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈ విషయంలో బ్యాంకులతో సంప్రదింపులు చేస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించడం కాస్త సంతోషంగా ఉంది. వ్యవసాయరంగానికి రూ. 19,746 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఆనందదాయకం. రుణమాఫీ ప్రక్రియను ఆలస్యం చేయకుండా త్వరితగతిన అమలు చేయాలి.

వడ్డీ భారం పడకముందే మాఫీ చేయాలి

- బర్ల గిరిబాబు- యువరైతు, సిరిపురం



గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా రైతులపై వడ్డీభారం పడక ముందే రుణమాఫీ చేస్తే రైతులకు ప్రయోజనం ఉంటుంది తప్ప ఊరిస్తూ కాలయాపన చేస్తూ రెండు మూడేళ్ల తర్వాత రుణమాఫీ చేస్తే వచ్చిన డబ్బులన్నీ వడ్డీల కిందనే బ్యాంకర్లు జమచేసుకుంటారు. అలా కాకుండా వెంటనే మాఫీ వర్తింపచేసేవిధంగా చర్యలు తీసుకోవాలి.

విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదు..

- డి.శ్రీనివాస్, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: బడ్జెట్‌లో విద్యకు కేవలం రూ.21,389కోట్లు (7.75%)మాత్రమే కేటాయిం చారు. గత ప్రభుత్వం 2022-23 లో 6.5% కేటాయించగా ఈ ప్రభుత్వం 1% పెంచింది. కాని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యకు 15శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చింది. అదేవిధంగా విశ్వ విద్యాలయాల అభివృద్ధికి రూ.3 వేల కోట్లు కోరగా కేవలం రూ.5 వందల కోట్లు మాత్రమే కేటాయించింది. రాబోయే కాలంలో అయినా ఇచ్చిన మాట నిలుపుకుంటారని ఆశిస్తున్నాం.

దివ్యాంగులను విస్మరించారు..

గజ్జి శంకర్, దివ్యాంగ సంఘం నేత, జనగామ



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దివ్యాంగులను విస్మరించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం బాధాకరం. 2016 ది వ్యాంగ హక్కుల రక్షణ చట్టం ప్రకారం బడ్జె ట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా కొత్త పెన్షన్లు ఎలా ఇస్తారు.

వదంతులను నమ్మవద్దు: డీసీపీ


జఫర్‌గడ్ పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న జనగామ డీసీపీ సీతారాం


జఫర్‌గడ్, ఫిబ్రవరి 10: చిన్న పిల్లలను ఎత్తుకుపోతున్నారన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని డీసీపీ సీతారాం సూచించారు. శనివారం ఆయన జఫర్‌గడ్ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను పట్టించుకోవద్దన్నారు. అటువంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణయే ధ్యేయంగా పోలీసులు ఎల్లపుడూ సిద్ధంగా ఉంటారన్నారు.

కేసులను త్వరితగతిన పరిశోధించాలి

స్టేషన్‌లో నమోదైన కేసులను పోలీసులు త్వరితగతిన పరిశోధించి పూర్తి చేయాలని డీసీపీ సీతారాం ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించవద్దన్నారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, వాటి పురోగతి, వంటి అంశాలను తెలుసుకుని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే పోలీసు సిబ్బంది బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, సీఐ సూర్య ప్రకాశ్, జఫర్‌గడ్ ఎస్‌ఐ మహేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాటికొండ దారెటు..?

- కాంగ్రెస్‌లో చేరేందుకు రాజయ్య తీవ్రంగా ప్రయత్నాలు
- అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ ఢిల్లీ నేతలు
- పార్టీలో చేర్చుకోవద్దంటూ స్థానికంగా నిరసనలు
- రాజీనామా విషయంలో తొందరపడ్డారా..? అని జోరుగా చర్చ



వివరాలు 7లో

సీఐలు, ఎస్‌ఐల బదిలీలు

9మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్‌ఐలకు స్థానచలనం

ఉత్తర్వులు జారీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

వివరాలు 7లో..

మూఢ విశ్వాసాలు వీడండి

చెకుముకి పోటీలలో శాస్త్రవేత్తల సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రుక్మిణి

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: శాస్త్ర విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందుతున్నా ఇంకా మూఢ విశ్వాసాలను అనుసరించేవారు ఉన్నారని, ఇదే సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని ప్రొఫెసర్ రాధారాణి అన్నారు. జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలు శనివారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో జేవీవీ సీనియర్ నాయకులు, నిట్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అనేక పరిశోధనలతో వ్యాధుల నివారణకు మందులు వస్తున్నాయని, ఇంకా పాత పద్ధతులను అనుసరిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. సైన్స్‌ను అనుసరిస్తేనే సమాజం ముందడుగు వేస్తుందని తెలిపారు.

ఖగోళ రహస్యాలపై పరిశోధనలు అవసరం..: ప్రొఫెసర్ రుక్మిణి

ప్రజలలో ఇంకా ఖగోళ విషయాల పట్ల పూర్తి అవగాహన లేదని, గ్రహణాల గురించి ఇంకా భయపడుతున్నారని, ఈ విషయమై ప్రజల్లో చైతన్యం తేవాల్సిన బాధ్యత జనవిజ్ఞాన వేదికపై ఉందని ప్రొఫెసర్ రుక్మిణి అన్నారు. సమావేశంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు రఘునందన్, ఆదినారాయణ, కృష్ణానంద్, కోయా వెంకటేశ్వర్‌రావు, శ్రీనాథ్, మర్రెడ్డి, రవీందర్, ఆకుల శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్‌రావు, లక్ష్మణ్‌జీ, సుధీర్‌రెడ్డి, బాలరాజు, కృష్ణ, కనకయ్య, శోభన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

హాజరు కానున్న 1182 మంది విద్యార్థులు

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ గురుకుల ఎంట్రెన్స్ టెస్ట్ - 2024కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 11న ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అలగోని నరసింహులు గౌడ్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ - 336, నర్మెట - 198, పాలకుర్తి - 360, జనగామ - 288 మందితో మొత్తం 1182 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. విద్యార్థులు హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

వ్యవసాయ, రైతు సంఘాల విజ్ఞప్తి

జఫర్‌గడ్, ఫిబ్రవరి 10: కేంద్రంలోని బీజేపీ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించతలపెట్టిన భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక, రైతు సంఘం జిల్లా, మండల కార్యదర్శులు వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య కోరారు. శనివారం వారు మండలంలోని కూనూరు, తిడుగు, కోనాయిచలం గ్రామాల్లో పర్యటించి రైతులు, కార్మికుల సమక్షంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల బతుకులను దుర్భరం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈనెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహించే భారత్ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశాల్లో ప్రజా సంఘాల నేతలు శాగ శ్రీను, బుల్లె కృష్ణంరాజు, సమ్మయ్య, రమేశ్, సత్తయ్య, గోపాల్, కుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ సైన్స్ డే

విద్యార్థులకు పలు అంశాలలో పోటీల నిర్వహణ

హాజరైన 260 మంది విద్యార్థులు



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఈవో కె.రాము

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: జిల్లాలో నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జనగామ కాలేజ్ ఆఫ్ఎడ్యుకేషన్ విద్యార్థులకు శనివారం పోటీలు నిర్వహించారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సమన్వయకర్త గౌసియా బేగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యర్థాలను తగ్గించడం, ప్లాస్టిక్‌కు నో చెప్పడం, ఆరోగ్యకరమైన అలవాట్లు, నీటి వనరుల సంరక్షణ మొదలగు అంశలపై విద్యార్థులకు పెయింటింగ్, కవితలు, పాటలు, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను డీఈవో కె.రాము ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించాలన్నారు. గెలుపు ఓటములను పాఠాలుగా భావిస్తూ ముందుకు సాగాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పాఠశాలలు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

విజేతలు వీరే ...

పెయింటింగ్‌లో జడ్పీ హైస్కూల్- పెంబర్తి విద్యార్థులు ప్రథమ స్థానం; ఏకశిల పబ్లిక్ స్కూల్- జనగామ విద్యార్థులు ద్వితీయ స్థానం; టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్- నర్మెట విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. కవితల పోటీలలో పాలకుర్తి జడ్పీ పాఠశాల ప్రథమ, నీర్మాల జడ్పీ పాఠశాల ద్వితీయ, స్టేషన్‌ఘన్‌పూర్ సెయింట్ మేరీస్ పాఠశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. పాటల పోటీలలో పాలకుర్తి కార్మెల్ కాన్వెంట్ స్కూల్ ప్రథమ, రఘునాథపల్లి లోని సాక్రెడ్ హార్ట్ పాఠశాల ద్వితీయ, జఫర్‌గడ్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల తృతీయ స్థానంలో నిలిచాయి. అదే విధంగా వకృత్వ పోటీలలో కేజీబీవీ - కొడకండ్ల, ప్రథమ; జెడ్పీ - శామిర్‌పేట, ద్వితీయ; కేజీబీవీ - రఘునాథపల్లి, తృతీయ స్థానంలో నిలిచినట్లు డీఈవో కె.రాము తెలిపారు. అనంతరం జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిని విద్యార్థులకు డీఈవో ప్రశంసాపత్రాలు అందించారు. అన్ని యాజమాన్యాలతో కలిసి ఈ పోటీలలో 260 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రామవజ్జల అనిల్, రామచందర్‌రావు, వి.శ్రీనివాస్, టి.స్రవంతి, కేఎస్‌బీ.పద్మావతి, కె.విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల వివరాలను నమోదు చేయాలి

కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య


జనగామలో వివరాల నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్

జనగామ టౌన్, ఫిబ్రవరి 10: మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ వినియోగదారుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ శివలింగయ్య అధికారులకు సూచించారు. శనివారం ఆయన అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జనగామ పట్టణంలోని గణేశ్‌వాడలో పర్యటించారు. పీపీ యాప్‌లో అర్జీదారుల వివరాల నమోదును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్జీదారుల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. ప్రతీ ఒక్కరు తమ వివరాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో ఎం.రోజారాణి, మునిసిపల్ కమిషనర చంద్రమౌళి పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ..

కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్‌ను శనివారం కలెక్టర్ శివలింగయ్య రాజకీయ నాయకులతో కలిసి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సాంకేతిక నిపుణులకు పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏవో రవీందర్ ఉన్నారు.

13న మేడిగడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి



వరంగల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 13న మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా మేడిగడ్డ పర్యటనకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా మేడిగడ్డకు రావాలని సీఎం ఆహ్వానించారు. ఇదిలా ఉండగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోడంపై బాధ్యులు ఎవరనేదానిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. మేడిగడ్డ బ్యారేజీలోని లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా డిసెంబరు 11వ తేదీన భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో జలసౌధలో నీటిపారుదశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబరు 16వ తేదీన శాసన మండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని ప్రకటించారు. డిసెంబరు 17వ తేదీన నీటిపారుదల శాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష చేశారు. డిసెంబరు 18వ తేదీన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్లు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, బి.నాగేంద్రతో పాటు ఎల్ అండ్‌టీ కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ దేశాయ్ తదితరులతో మేడిగడ్డపై సమీక్ష నిర్వహించారు. ఆ తరువాత డిసెంబరు 29వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల బృందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించింది. మొత్తానికి మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన అవినీతిని ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాట్లకు డీజీపీ నుంచి పోలీసులకు ఆదేశాలు అందాయి.

www.shivanimain291@gmail.com
SHIVANI
Educational Institutions
Hanumakonda, Warangal
FACULTY RECRUITMENT
A globally acclaimed educational organization with the proven track record of quality education invites application for the following positions
SHIVANI JUNIOR COLLEGES

Sl.No.	POSITION	POSTS	QUALIFICATION & EXPERIENCE
1	Principals -(Male)	4	M.Tech/M.Sc/M.Com with 5+ years of teaching experience including at least 3 years of administrative experience.
	Principals -(Female)	2	
SENIOR LECTURERS FOR IIT/NEET			
2	Mathematics	5	Engineering:(JEE Mains & Advanced) Medical Division: (NEET-UG & AIIMS) B.Tech/M.Tech/M.Sc/Ph.D Min. 5+years of teaching experience
3	Physics	5	
4	Chemistry	5	
JUNIOR LECTURERS FOR I.P.E			
5	Maths, Physics, Chemistry	Each Subject - 5	B.Tech/M.Tech/M.Sc/Ph.D Min. 2+years of teaching experience.
6	Botany, Zoology	Each Subject - 2	M.Sc/Ph.D Min. 2+years of teaching experience.
7	English & Sanskrit	Each Subject - 2	M.A (Eng)/M.A (San) Min. 2 + years of teaching experience.
8	Academic-Coordinators	4	B.Tech/M.Tech/M.Sc Min. 2+years of teaching experience.
9	PET's	5	B.P.Ed Min. 2+ years experience.
10	PRO'S (All Mandals)	10	Any Degree Min. 2+years of Marketing experience.
11	Hostel Incharges (Male)	5	Inter and Above Min. 2 + years experience.
12	Hostel Wardens (Male)	10	Inter and Above

Walk – in Interview on 18th Feb. & 25th Feb. – 2024 from 10 am to 5 pm
VENUE: BOYS MAIN CAMPUS
Near Santhoshimatha Temple, Anandanagar Colony, Bheemaram, Hanumakonda
SALARY: Attractive and commensurate with quality.
Candidates committed to professionalism, dynamism and exercise to create competitive, leadership & innovation skills among the students will be preferred. Interested candidates may apply with relevant documents to shivanimain291@gmail.com on or before 16/02/2024.
For More Details Contact:
9951617197/9949193863/9291578946/8074590766
Place: Hanumakonda
Date: 16-02-2024
Management
SHIVANI Educational Institutions
Hanumakonda, Warangal-Telangana

Economy Classified Display
COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి
- అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్కేర్ సెం.మీ.
Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం కలర్ స్కేర్ సెం.మీ.
Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

A VI ANAND FANTASY
From the Director of
ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంగీత 70 - ఆర్.సి.పురం | ఈశ్వర్ 70 - అత్తాపూర్
శ్రీలక్ష్మీ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏఎంబి - గచ్చిబౌలి | ఏఏఏ సినిమాస్ - అమీర్‌పేట్
పీవీఆర్ నెక్సస్ - కూకట్‌పల్లి | ఐనాక్స్ - జీవీకే | సినీపోలిస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరా మాల్ | ప్లాటినమ్ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జీవీకే మాల్
గలేరియా - పంజాగుట్ట | సుధ - శాలిబండ | మూవీమ్యాక్స్ - అమీర్‌పేట
లులూ మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఫ్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | శివరంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎస్2 ఫోరం - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - ఏఎంబి
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్ | ఎంజెల్ సినీప్లెక్స్ - నారపల్లి | జె.పి. సినిమాస్ - చందానగర్

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్ | మురళి డీలక్స్ - జమ్మికుంట | మల్లేశ్వరి - తిరుమలగిరి
అమృత 70 - హన్మకొండ | శ్రీరాజరాజేశ్వర - వేములవాడ | వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీదేవి - హన్మకొండ | నిజామాబాద్ | సాయిబాబా - హుజూర్‌నగర్
దేవి - జనగామ | విజయ - నిజామాబాద్ | మునోజ్ 70 - దేవరకొండ
జయశ్రీ - నర్సంపేట్ | దీప్తి - నిజామాబాద్ | అచ్చిరెడ్డి - హాలియా
ఊర్వశి - భూపాలపల్లి | సినిమాస్ - ఆర్మూర్ | సుజన70 - చిట్యాల
జయా డీలక్స్ - పరకాల | వి. శాంతి - కామారెడ్డి | ఆదిలాబాద్
MRR అల్లిపురి - తొర్రూరు | వెంకటేశ్వర - బోధన్ | జెసిమా - ఆదిలాబాద్
లక్ష్మీ ఎ/సి - మరిపెడ | మహేశ్వరి - బాన్సువాడ | శ్రీదేవి - మంచిర్యాల
ఖమ్మం | మహబూబ్‌నగర్ | తిరుమల - నిర్మల్
శ్రీనివాస - ఖమ్మం | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | బాలాజీ - బెల్లంపల్లి
పూర్ణ - కొత్తగూడెం | రామకృష్ణ - షాద్‌నగర్ | మెదక్
సాయి బాలాజీ - సత్తుపల్లి | శ్రీరామ70 - వనపర్తి | సినీమ్యాక్స్ - మెదక్
సత్యభాస్కర్ - మణుగూరు | మల్టిప్లెక్స్ - గద్వాల్ | నటరాజ్ - సంగారెడ్డి
కళాంజలి - ఇల్లందు | మహేశ్వర్70 - నారాయణపేట్ | జ్యోతి - సదాశివపేట్
శాంతి ఎ/సి - మధిర | శ్రీ సాయిరాం - అచ్చంపేట్ | మోహన్ - జోగిపేట్
లక్ష్మీతులసి - అశ్వారావుపేట | రవి 70 - నాగర్‌కర్నూల్ | సంతోష్ ఎ/సి - గజ్వేల్
కరీంనగర్ | పరమేశ్వరి - కొత్తకోట | రంగారెడ్డి
సాయికృష్ణ - కరీంనగర్ | అశోక 70 - కల్వకుర్తి | సినీమ్యాక్స్ - వికారాబాద్
ప్రతిమ - కరీంనగర్ | శివసాయి ఎ/సి - జడల | శ్రీ తిరుమల - తాండూరు
శ్రీనివాస - కోరుట్ల | వెంకటేశ్వర - ఆమనగల్ | శ్రీభవాని 70 ఎ/సి - పరిగి
శ్రీనివాస - గోదావరిఖని | దేవి70ఎంఎం - జడ్చర్ల | వెంకటేశ్వర - చేవెళ్ల
బాలాజీ - జగిత్యాల | నల్గొండ | రాయచూర్
విమల్ ఎ/సి - సిరిసిల్ల | నటరాజ్ - నల్గొండ | పూర్ణిమ - రాయచూర్
సంగీత ఎ/సి - పెద్దపల్లి | వెంకటేశ్వర - మిర్యాలగూడ | మరాఠ్ - రాయచూర్
శ్రీ రామ - హుజూరాబాద్ | విక్టరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | కనకదుర్గ - గంగావతి
SR శ్రీనివాస - మంథని | నవ్య ఎ/సి - సూర్యాపేట | కూరం వెంకటేశ్వర - సింధనూర్
లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి | తిరుమల - సూర్యాపేట | అపర్ణ 70ఎంఎం - మాన్వి
అన్నపూర్ణ - హుజూరాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ |
| పద్మావతి సినిమాస్ - కోదాడ |
| వసుంధర - భువనగిరి |

BLASTING BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర: 150/- 100/-) 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర: 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.45

GLOBAL CINEMAS LLP

TRUE LOVE TRUE HIT నేడే చూడండి



(టికెట్ ధర : 110/- 80/- 50/-
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00
మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-


GEETHA FILM DISTRIBUTORS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల




ప్రసాదం 70 - కూకట్‌పల్లి 11.30,6.30 | స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00 | లక్ష్మీ 70ఎంఎం - కర్మన్‌ఘాట్
కోహినూర్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 8.00,11.15 | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BR హైటెక్ 70 - మాదాపూర్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ మహేష్ - ఆర్.సి.పురం

GLOBAL CINEMAS LLP



RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |
Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
MIRAJ: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN CINEMAS: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR | AAA CINEMAS AMEERPET
MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR | TIVOLI SECUNDERABAD
INDIRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA | AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI | METRO THEATRE BAHADURPURA | SAI RAJA MUSHEERABAD

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BHAVANI FILMS 9848028739

మేడారం జాతరలో నష్టపోయిన వ్యాపారులకు న్యాయం చేస్తాం..

ఎస్పీ హామీ ఇచ్చారు : పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు

మేడారం, ఫిబ్రవరి 10: వనదేవతల గద్దెల ముఖద్వారం వద్ద ఏర్పాటైన దుకాణాలను అధికారులు తొలగించిన ఘటనలో నష్టపోయిన వ్యాపారులకు న్యాయం చేస్తామని ఎస్పీ శబరీశ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు తెలిపారు. ఈ సంఘటన జరిగిన అనంతరం ఎస్పీ తనతో నేరుగా మాట్లాడారని చెప్పారు. గద్దెల ముఖద్వారం వద్ద పలువురు వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేయగా భక్తుల రద్దీ నేపథ్యంలో ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో అదనపు కలెక్టర్ శ్రీజ శుక్రవారం రాత్రి వాటిని ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగింపజేసిన విషయం విదితమే. దీనిపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు అక్కడ నిరసనకు దిగారు. అధికారులు దుకాణాలను ధ్వంసం చేశారని, దీంతో నష్టపోయామని మండిపడ్డారు.

ఈ క్రమంలో ఎస్పీ శబరీశ్ తనతో నేరుగా మాట్లాడారని జగ్గారావు తెలిపారు. జరిగిన నష్టాన్ని వెంటనే భర్తీ చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. వ్యాపారులు ఈ ఘటనను మరిచిపోయి జాతర విజయవంతానికి కృషి చేయాలని ఎస్పీ కోరారని తెలిపారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ద్వారా నష్ట అంచనాను వేశారని అన్నారు. జాతర సమీపిస్తుంటడంతో భక్తుల సౌకర్యాల దృష్ట్యా షాపులను తొలగించినట్టు స్పష్టం చేశారని జగ్గారావు తెలిపారు. అందరి సహకారంతోనే మహాజాతర విజయవంతమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారని చెప్పారు.

తాటికొండ దారెటు..?

కాంగ్రెస్‌లో చేరేందుకు రాజయ్య తీవ్రంగా ప్రయత్నాలు ● అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ ఢిల్లీ నేతలు



వరంగల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లో చేరికకు బ్రేకులు పడుతున్నాయి. రాజయ్యను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని ఒకవైపు సొంత నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు చేస్తుంటే.. మరోవైపు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు సైతం రాజయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా దాటవేస్తున్నారు. దీంతో రాజయ్య బీఆర్‌ఎస్‌ను వీడే విషయంలో తొందరపడ్డారా? అనే చర్చ జరుగుతోంది.

3న బీఆర్‌ఎస్‌కు రాజీనామా

స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఈనెల 3వ తేదీన బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా ప్రకటించారు. తనకు పార్టీలో గౌరవం లేదని, కొన్నాళ్లుగా పార్టీలో క్షోభ అనుభవించానని ప్రకటించారు. త్వరలోనే ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని తెలిపారు. అయితే ఈనెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మీడియాకు లీకులు ఇచ్చారు. దీంతో రాజయ్య శనివారం కాంగ్రెస్‌లో చేరుతారని ఆయన అభిమానులు ఎదురుచూస్తు ఉండిపోయారు. అయితే రాజయ్య కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎట్టి పరిస్థితుల్లో రాజయ్యను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ పార్టీ శ్రేణులు, ముఖ్యంగా మహిళ కార్యకర్తలు గాంధీభవన్ వద్ద ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేశారు. అయితే ఇవేమీ పట్టించుకోకుండా రాజయ్య శనివారం ఉదయమే ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణ ఉద్యమంలో తాను పోషించిన పాత్రతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్‌లో తనకు ఉన్న బలం, బలగంతో కూడిన 30పేజీల నివేదికను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు పంపించారు. అయితే అక్కడి నుంచి పార్టీలో చేరేందుకు ఎలాంటి పిలుపు రాకపోవటంతో తెలంగాణ భవన్‌లో రాత్రి వరకు ఎదురుచూసినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ.వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదని సమాచారం. టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా మాత్రమే పార్టీలోకి రావాలని, సీఎంను కాదని తాము పార్టీలో చేర్చుకోలేమని కాంగ్రెస్ పెద్దలు తమ పీఏల ద్వారా తేల్చి చెప్పినట్టుగా ప్రచారం జరుగుతోంది.

కాగా, రాజయ్య చేరికకు ఓ మంత్రి సీఎం రేవంత్‌రెడ్డిని తొలుత ఒప్పించినట్లుగా సమాచారం. అయితే రాజయ్య రాజీనామాతో నియోజకవర్గంలో వ్యక్తమవుతున్న ఆందోళనలతో సీఎం సైతం వెనక్కి తగ్గినట్లుగా తెలిసింది. దీంతో రాజయ్య కాంగ్రెస్‌లో చేరికకు బ్రేకులు పడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆదివారం మరోసారి ప్రయత్నాలు చేయాలని రాజయ్య నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. పార్టీలో చేర్చుకునేందుకు హామీ ఇచ్చిన మంత్రి సైతం ఫోన్ స్విచ్చాఫ్ చేయటంతో రాజకీయంగా రాజయ్య ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే కాంగ్రెస్ నుంచి సరైన హామీ లేకుండా బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి రాజయ్య తొందరపడ్డారనే టాక్ వినబడుతోంది.

సీఐలు, ఎస్‌ఐల బదిలీలు

9మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్‌ఐలకు స్థానచలనం

ఉత్తర్వులు జారీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 9 మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల తర్వాత తొలి విడతగా మూడు రోజుల కిందట 29 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ కాగా, తాజాగా మరో 9 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ జరిగింది. అయితే కొందరు ఒకే చోట ఎక్కువ కాలం పని చేయడంతో బదిలీ చేయగా, మరికొందరికి బదిలీ అయిన వారి స్థానాల్లో పోస్టింగ్ ఇచ్చారు. పోస్టింగ్ పొందిన వారు ఒకటి, రెండు రోజుల్లో విధుల్లో చేరాలని సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాలు జారీ చేశారు.

సీఐల విభాగంలో..

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
ఎస్.వాసుదేవరావు	కమిషనరేట్	సుబేదారి
ఎం.ఏ షుకూర్	సుబేదారి	సీసీఆర్‌బీ
బి.రాజగోపాల్	కమిషనరేట్	పర్వతగిరి
సీహెచ్.శ్రీధర్	కమిషనరేట్	కేయూసీ
పి.రంజిత్‌రావు	కమిషనరేట్	శాయంపేట
డి.మల్లేశ్	శాయంపేట	మల్టీజోన్ ఐజీ అటాచ్
జి.మహేందర్‌రెడ్డి	వీఆర్	పాలకుర్తి
పి.దయాకర్	కమిషనరేట్	టాస్క్‌ఫోర్స్
ఎ.రాంబాబు	టాస్క్‌ఫోర్స్	మల్టీజోన్ ఐజీ అటాచ్

ఎస్‌ఐల విభాగంలో..

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
ఎస్.చెన్నకేశవులు	హనుమకొండ	దేవరుప్పుల
కె.శ్రవన్‌కుమార్	దేవరుప్పుల	వీఆర్
ఎం.సాయిప్రసన్నకుమార్	ఇంతేజార్‌గంజ్	పాలకుర్తి
టి.శ్రీకాంత్	పాలకుర్తి	వీఆర్
వి.సందీప్	హనుమకొండ	రాయపర్తి
డి.విజయ్‌కుమార్	రాయపర్తి	వీఆర్
అయ్యల శ్వేత	గీసుగొండ	తరిగొప్పుల
డి.నరేష్	తరిగొప్పుల	వీఆర్
బి.హరికృష్ణ	స్టేషన్ ఘన్‌పూర్	పీటీసీ వరంగల్
బి.రవీందర్	పరకాల	వీఆర్

అన్నీ మంచి శకునములే..

నేటి నుంచి శుభముహూర్తాలు

సుబేదారి, ఫిబ్రవరి 10: పెళ్లి మంగళవాయిద్యాలకు మంచిరోజులొచ్చాయి. నెల రోజుల విరామం తర్వాత శుభముహుర్తాలు వచ్చాయి. పుష్యమాసం (శూన్యమాసం) కావడంతో శుభ కార్యక్రమాలు ఇన్ని రోజులు జరగలేదు. శనివారం నుంచి మాఘమాసం ప్రారంభమైంది. దీంతో నేటి (ఆదివారం) నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు అన్ని మంచి రోజులు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేల సంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. ఈ నెల 14వ తేదీన వసంత పంచమి ఉండటంతో పెద్ద సంఖ్యలో శుభ కార్యాలకు ముహూర్తాలు ఉన్నాయి.

ఏప్రిల్ 9న ఉగాది తర్వాత ఏప్రిల్ 10 నుంచి 24 వరకు మాత్రమే మంచి రోజులు ఉన్నాయి. ఏప్రిల్ 30 నుంచి జూలై 10వ తేదీ వరకు గురు మూఢమి, శుక్రమూఢమి ఉన్నందున ఈ సారి మే, జూన్ మాసాల్లో మంచి రోజులు లేవని పురోహితులు అంటున్నారు. ఫిబ్రవరి నెలలో 13, 14, 17, 18, 24, 28, 29, మార్చి నెలలో 2, 3, 15, 17, 20, 22, 24, 25, 27, 28, 30, ఏప్రిల్ నెలలో 3, 4, 9, 18, 19, 20, 21, 22, 24 తేదీలలో మంచి రోజులు ఉన్నాయి.

మేడారం జాతరకు బస్ టికెట్ చార్జీల ఖరారు

సుబేదారి, ఫిబ్రవరి 10: వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సమ్మక్క, సారలమ్మల జాతర జోరుగా సాగనుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు మేడారం వెళ్లడానికి బస్సుల చార్జీలను ఖరారు చేశారు. హనుమకొండ బస్‌స్టేషన్, కాజీపేట, వరంగల్, పరకాల, చిట్యాల నుంచి మేడారంకు పెద్దలకు రూ.250కాగా, పిల్లలకు (5ఏళ్ల నుంచి 12 ఏళ్లలోపు) రూ.140చార్జీ చేయనున్నారు. అలాగే జనగామ నుంచి పెద్దలకు రూ.370, పిల్లలకు రూ.210, హైదరాబాద్ నుంచి పెద్దలకు రూ.550, పిల్లలకు రూ.310, హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.320, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.180, నర్సంపేట నుంచి పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.150, కొత్తగూడ నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.170 ఖరారు చేశారు.

మహబూబాబాద్ నుంచి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.190, గూడూరు నుంచి పెద్దలకు రూ.280, పిల్లలకు రూ.160, తొర్రూర్ నుంచి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.190. వర్ధన్నపేట నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.160 ఖరారు చేశారు. ఆత్మకూరు నుంచి పెద్దలకు రూ.210, పిల్లలకు రూ.120, మల్లంపల్లి నుంచి పెద్దలకు రూ.180, పిల్లలకు రూ. 110, ములుగు నుంచి పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.90, భూపాలపల్లి నుంచి పెద్దలకు రూ.220, పిల్లలకు రూ.130, ములుగు గణపురం నుంచి పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.110, జంగాలపల్లి నుంచి పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.90, పస్రా నుంచి పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50, గోవిందరావుపేట నుంచి పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.60, తాడ్వాయి నుంచి పెద్దలకు రూ.60, పిల్లలకు రూ.40గా టికెట్ చార్జీలు కేటాయించారు.

వాలెంటైన్స్ డే స్పెషల్

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30

సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am | సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am | పుష్ప 70ఎంఎం - వనస్థలిపురం 8.00am
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8.00am | విజేత 70ఎంఎం - బోరబండ 8.00am
మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి 7.30am | భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 8.00am | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am

SRIMATHA CREATIONS RELEASE 9396820630

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి | ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | గలేరియా - పంజాగుట్ట | ఎస్2 సోమ - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | జిఎస్ఎమ్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎస్2 70ఎంఎం - వరంగల్ | దేవి మాల్ ఎ/సి - నిజామాబాద్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

MASSIVE RESPONSE నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరమణ/పద్మావతి ఎ/సి - కాచిగూడ 2.45,6.15 | భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30 | తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 2.15,9.15
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 | భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00 | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.05 | ముక్తాఎ2లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,6.00 | SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30 | నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.35,10.50 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.10,7.45,11.00 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,7.25,10.30 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.00,7.00,10.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,7.45,11.00 | ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,7.35,10.50 | ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.40,7.35,10.50 | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.15,7.20,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.20,7.45 | జిఎస్ఎమ్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.45,11.00 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.55,4.30,7.40,10.30 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,10.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,4.20,7.35,11.00 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00 | ఏషియన్ రాధిక - కాప్రా 4.40,7.40,10.35 | స్పైస్ మాల్ - సన్నతినగర్ 11.00,5.00,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,7.35,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.30,7.25,10.40 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.20,4.40,10.30 | టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40,10.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,7.40,10.55 | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.45,7.45,10.45 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.40,10.30
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,12.45,7.20,10.35 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,7.15,10.30 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.10,7.35,10.40 | మంత్రామాల్ - అత్తాపూర్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,7.20,10.25 | షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.40,10.55 | సుధా - శాలిబండ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.30,10.40 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,7.35,10.50 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.05,7.50 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.00,7.30
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 10.00,4.20,7.35,10.50 | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,8.15 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.25,4.30,7.40,10.35
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,1.25,7.40,10.25
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.25,4.35,7.35,10.30

వరంగల్ | మహబూబ్‌నగర్ | నల్గొండ | ఆదిలాబాద్ | రంగారెడ్డి
PVR ఎస్2 - వరంగల్ | పూర్ణ - కొత్తగూడెం | కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల | హరిహర - జమ్మికుంట | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ | నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్ | సినీమ్యాక్స్ - వికారాబాద్ | సాయిబాలాజీ - సత్తుపల్లి



కావలెను
★ హనుమకొండలోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు డ్యూటీ డాక్టర్స్ MBBS, BAMS, Pharm.D. కావలెను. సంప్ర॥ 9246890146
AJW-177931

అర్జంట్‌గా కావలెను
★ ప్రముఖ సంస్థలో పని చేయుటకు Executives & Electricions వెంటనే కావలెను. సం॥ప్ర॥ 9392142580
AJW-5831

WANTED
★ లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నీచర్ షాప్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ సేల్స్ బాయ్స్ సేల్స్ మార్కెటింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సం॥ప్ర॥ Cell : 9347861523, 0870-2454889
AJW-154696

WANTED DRIVERS
★ భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి DCM నడుపుటకు డ్రైవర్స్ కావలెను. Phone Call Timings : 11 am to 6 pm. Cont : 9396991649, 8498058893
AJW-177860

WANTED
★ Wanted Office Girl, Receptionist 8 pm to 8:30 am, GNM's & Aaya. Cont : Balaji Hospital, Opp : Ram Laxman Theater, SVN Road, Warangal. Cell : 9849070601, 8328267339, 9700334443
AJW-18890

PLOT FOR SALE
★ రెవెన్యూ కాలనీ సుబేదారి రామాలయం దగ్గర ఫ్లాట్లు అమ్మకానికి కలవు ఇండిపెండెంట్ 3 BHK flats విస్తీర్ణం 2876 చ॥అ॥ 1 & 4 flats అమ్మబడును. 7793905045
AJM-10580

కుడా లేఔట్ ప్లాట్లు
★ మడికొండ టు ధర్మసాగర్ రోడ్ టెంపుల్ అపార్ట్‌మెంట్ వెనుక మరియు టేకులగూడెంలో కుడా లేఔట్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 9885431515
AJW-177872

PLOT/HOUSE FOR SALE
★ గ్రీన్ మార్కెట్ పెద్ద దారిలో 90 గజాలు 11 లక్షలకే, Near CKM House 75 లక్షలకే, యాదగిరి గుట్ట దగ్గర 202 గజాలు 14 లక్షలకే, కొమ్మాల టోల్ గేట్ దగ్గర Hyd హైవే మేయిన్ రోడ్‌కు 8,000/- Per Yard. Cont : 9440522446.
AJW-177927

ప్లాట్లు అమ్మబడును
★ మడికొండ జాతీయ రహదారిలోని 800 మీటర్ల దూరంలో వెంకటేశ్వర రాక్ గార్డెన్ వద్ద గల 30 ఫీట్ల రోడ్డు కలిగి పశ్చిమ ముఖంగా ఉన్న 200 చదరపు గజాల రెండు ప్లాట్లు అమ్మబడును. గజం రూ॥ 25,000/-. సంప్ర॥ 9866561559
AJW-719

LAND FOR SALE
★ NSPT రోడ్, లేబర్ కాలనీ, జాన్‌పిరీల్ మెయిన్ రోడ్‌కు 4150 చ.గ. కాశిబుగ్గ వర్తక సంఘం వారి స్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ గుండేటి కృష్ణమూర్తి (అధ్యక్షులు). 9866431231, 9849308287
AJW-0342

FLAT FOR SALE
★ వరంగల్ 1st బ్యాంక్ కాలనీ (కొత్తవాడ)లో మూడు LAVISH 3-BHK FLATS (1st, 2nd & 5th floor ఒక్కోటి 2500 Sft AREA) మాత్రమే. అమ్మకానికి కల ఫ్లాట్ డెలివరీ : Apr - 2024. Cell : 9393538001
AJW-177952

PLOT FOR SALE
★ 305 Yards Ring Road bit. 40 Lakhs South Facing, Between Reddypuram & Gunturpalli. Cont : 7893530678
AJW-177889

LAND FOR SALE
★ గీసుగొండ నుండి నర్సంపేట రోడ్‌లో రోడ్‌కు 500 మీటర్ల దూరంలో 3 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 8919247932, 9742556664
AJW-177921

PLOT FOR SALE
★ 165 Sq.yd (33'x45') West Face, 30' road, "Highway Face-CSR devp. Venture" beside NEW-VIVERA hotel, Yadadri Bypass Road : Sq.Yd. Rs.23,000/- Cont : 8885556861, 7799457567
AJW-154600

వ్యవసాయ భూమి అమ్మబడును
★ వరంగల్ - ఖమ్మం హైవేకు కేవలం 1 కి.మీ. దూరంలో, వరంగల్ పట్టణానికి దగ్గరలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో 1-18 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సంప్ర॥ 8712545467
AJW-177887

PLOT FOR SALE
★ వరంగల్ నాగేంద్ర నగర్‌లో 98 చ॥గ॥, స్తంభంపల్లిలో 150 చ॥ గ॥ ఖాళీ స్థలములు అమ్మబడును. నో బ్రోకర్స్ ప్లీజ్. సంప్ర॥ 9502208653, 9652432258
AJW-177945

PLOT FOR SALE
★ వడ్డెపల్లి చర్చి దగ్గర గల సప్తగిరి కాలనీలో 300 చ.గ. N/F ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 9849647519
AJW-177935

ఇల్లు అమ్మబడును
★ కాజీపేట్, సిద్ధార్థనగర్, స్ట్రీట్ నెం. 1 లో ఇ.నెం. 1-1-777 గల 200 చ॥గ॥ల G+2 ఇల్లు, మేయిన్ రోడ్‌కు 2వ బిట్ గలది అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 9849359714, 6309306757
AJW-177869

HOUSE FOR SALE
★ లగ్జరీ విల్లాస్ @ 99 లక్షలు, వరంగల్ హైవే ప్రక్కన, ఘట్కేసర్ వద్ద, హైదరాబాద్. 75% లోన్, క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ సంప్ర: Ph: 8499802567
AJH-1128

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

PLOT FOR SALE
★ 200 గజాల E/F ఫ్లాటు కేవలం 9 లక్షలు మాత్రమే. జనగాం జిల్లాలో (రిజిస్ట్రేషన్ ఫ్లాటు) సెల్ : 9573689941
AJW-177892

PLOT FOR SALE
★ జనగామ నుండి బచ్చన్నపేట హైవే (NH) ఫేసింగ్ 100 ఫీట్ల రోడ్‌కు అనుకొని నార్త్ ఫేసింగ్ 264 గజాల కమర్షియల్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. సం.ప్ర. 9573689941
AJW-177892

PLOT FOR SALE
★ వరంగల్ నుండి 18 కీ.మీ.దూరంలో కేవలం 7 లక్షలకే 200 చ॥గ॥ల రిజిస్ట్రేషన్ ఫ్లాటు (E/F) అమ్మబడును. సం.ప్ర. 9573689941
AJW-177892

PLOT FOR SALE
★ HNK-Reddy Colony, Gollapally Outside of the Canal 100 Yards Plot for Sale. Cell : 7013710370
AJW-177890

LAND FOR SALE
★ 35 గుంటల (పట్టా) వ్యవసాయ భూమి అమ్మబడును. 1 గుంటకు 85,000/- మాత్రమే. గ్రా॥ సముద్రాల, మం॥ స్టేషన్ ఘన్‌పూర్. సం.ప్ర. 8106768612
AJW-177888

LAND FOR SALE
★ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో గాడెపల్లి గ్రామంలో 10 గుంటల 25 ఫీట్ల దారిగల పట్టా భూమి అమ్మబడును. సంప్ర॥ 8096677558
AJW-13082

LAND FOR SALE
★ వరంగల్ అర్బన్ J.B.నగర్ చంద్రవదన్ కాలని, చింతల్‌లో 400 గజాల స్థలంకు ఇరువైపుల సి.సి.రోడ్డు గల స్థలం అమ్మబడును. సెల్ : 9391396683, 9160550330.
AJW-177954

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273, 8341725534
వరంగల్ 9985406505, 9985406150
జనగామ 9866431354
మహబూబాబాద్ 9849814336
భూపాలపల్లి 9985401232
తొర్రూర్ 9985408003
పరకాల 9985411677
నర్సంపేట 9985418040

HEALT CARE
★ అమృత హోమియో క్లినిక్, మహబూబాబాద్ డా॥ కరీమ్ పల్లికొర్ల హోమియో వైద్య నిపుణులు, మా వద్ద: సోరియాసిస్, కిడ్నీలో రాళ్ళు, పైల్స్, ఫిషర్, ఫిస్టులా, అలర్జీ, మహిళల స్త్రీ సమస్యలు, థైరాయిడ్, బి.పి, షుగర్, వంటి వ్యాధులకు గ్యారంటీగా చికిత్స చేయబడును. సెల్ : 9393741521
AJW-154644

లీజ్‌కు ఇవ్వబడును
★ నర్సంపేటలోని మల్లంపల్లి మేయిన్ రోడ్ 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజుకు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 9346476574
AJW-154646

TO-LET 2 BHK
★ WGL 80 Ft. రోడ్ to దేశాయిపేట రోడ్, రామస్ స్కూల్ ప్రక్కన 2 BHK కిరాయికి ఇవ్వబడును. Preferable for Employees. Cont : 9849058797
AJW-177891

LAND FOR LEASE
★ మడికొండ నుండి ఎల్కుర్తి BT Road కు నేషనల్ హైవేకు దగ్గర ఉన్న 1.05 ఎకరాల ఓపెన్ ల్యాండ్ కాంపౌండ్ వాల్, 1 రూము ఉన్న ల్యాండ్ స్టాక్ యార్డ్స్, గోదాములకు, సర్వీస్ సెంటర్స్‌కు లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 7093873666
AJW-177933

TUITIONS AVAILABLE
★ Tuitions for 8th, 9th & 10th Class Maths, Physics & Chemistry, Online Classes available too. Call : 9849852688, SBH, Colony, Subedari, Hanamkonda.
AJW-177951

సంగీత్ డ్యాన్స్ కొరియోగ్రఫీ
★ మీ బడ్జెట్‌లో సంగీత్, ప్రైవేట్ కార్పోరేట్ ఇవెంట్స్‌కు, కాలేజీ & స్కూల్ వార్షికోత్సవాలకు సంగీత్ డ్యాన్స్ కొరియోగ్రఫీ చేయబడును. సంప్ర॥ 7569701494, 8074408853
AJW-177861

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-177937

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా: స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర. 7989775119
AJH-002146

వాటర్ ఓవర్ ఫ్లో కంట్రోలర్స్
★ ఆక్వా ఫోగార్డ్, వాటర్ ట్యాంక్ నిండగానే ఆటోమేటిక్‌గా మోటర్ బంద్ అగు కంట్రోలర్స్ లభించును. నోబుల్ టెక్నాలజీస్, సుబేదారి, హన్మకొండ. సెల్ : 8464856262
AJW-3566

BUSINESS
★ House and Flat - Sale @Purchage, All Housing Loans Sanction With Short Time. Cell : 98480 73605
AJH-01603

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

'భూ బాధితులకు న్యాయం చేయాలి'

జనగామ టౌన్, ఫిబ్రవరి 10: పేదలకు ప్లాట్లు అమ్మి భూమి చూపించకుండా మోసం చేస్తున్న వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ డిమాండ్ చేశారు. జనగామ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు పేదలకు ప్లాట్లు అమ్మి స్థలం చూపించకుండా ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆరోపించారు. శనివారం వారికి సంబంధించిన 400, 401 సర్వే నంబర్ భూమిలో సీపీఎం ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హమాలీ కార్మికులు, దడువాయిలు, రిక్షా కార్మికులు, గుమస్తాలకు వారు ప్లాట్లు విక్రయించారని, వారి కుటుంబంలో గొడవల కారణంగా ప్లాట్లు కొన్నవారిని ఇబ్బందులు పెడుతున్నారని, కోర్టుల చుట్టూ తిప్పిస్తున్నారని, బాధితులు సీపీఎంను ఆశ్రయించడంతో జెండాలు పాతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల కొనుగోలుదారులు మంగ సిద్ధిరాములు, సానిక భిక్షపతి, నోముల శ్రీశైలం, గొరిగె మధు, ఎర్రం వెంకన్న, ఏగుర్ల మీనయ్య, మార్క సంతోష్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణ అవసరం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ అరబిందో హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ ఇ.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరీక్షల ముందు ప్రశాంతత కోసమే వార్షికోత్సవాలు నిర్వహిస్తారన్నారు. తల్లిదండ్రులు పరీక్షల సమయంలో పిల్లలపై ఒత్తిడి తేరాదన్నారు. జనగామ ప్రాంతంలో శ్రీఅరబిందో పాఠశాల విద్యార్థులకు మంచి విద్యను అందిస్తోందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ఒకరి మృతి

తరిగొప్పుల, ఫిబ్రవరి 10: మండలంలోని బొంతగట్టునాగారం - బొత్తలపర్రె శివారులోని ఏడుపోచమ్మల గుడి కూడలివద్ద హుస్నాబాద్ - జనగామ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన సుంకరి బాలయ్య (57) శుక్రవారం సాయంత్రం తన వ్యక్తిగత పనుల నిమిత్తం బొత్తలపర్రె గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య పిల్లలు లేకపోవడంతో సోదరుడు సుంకరి అయిలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ తెలిపారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం సెషన్‌లో జనరల్, ఒకేషనల్ విద్యార్థులతో కలిపి 129 మందికి గాను 124 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 79 మంది విద్యార్థులకు 77 మంది హాజరయ్యారు. మొత్తం 208 మంది విద్యార్థులకు 201 మంది హాజరుతో 96.63 శాతం విద్యార్థులు హాజరైనట్లు డీఐఈఓ భైరి శ్రీనివాస్ తెలిపారు. పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని డీఐఈఓ భైరి శ్రీనివాస్, డెక్ సభ్యులు కె.ఆంజనేయ రాజు సందర్శించారు.

ఫొటోగ్రాఫర్స్ చేయూత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10: అనారోగ్యంతో బాధపడుతున్న కట్కూరు గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ తమ్మడి శ్రీకాంత్‌కు మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. చికిత్స కోసం రూ.16 వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. వారిలో సూత్రామే రమేశ్, నీల కుమారస్వామి, మచ్చ సతీష్‌కుమార్, రాంపల్లి శాంతయ్య, సదానందం, ప్రసాద్, శివ, దశరథ, నరేశ్, నర్సింహులు, పవన్, మహేశ్, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

- పెరుగుతున్న వివాహ వయస్సు
- తగ్గుతున్న అమ్మాయిల సంఖ్య
- వారు విద్యావంతులు కావడమూ ఒక సమస్యే
- ఆలస్యమవుతున్న పెళ్లి సంబంధాలు

సండే స్పెషల్ sunday special





వధువు కావలెను

ఇట్లు.. పెళ్లికాని ప్రసాద్‌లు

లింగాలఘణపురం, ఫిబ్రవరి 10: కాలం మారిపోతోంది.. మ్యారేజ్ బ్యూరోల వద్ద పెళ్లి సంబంధాల కోసం ఎదురు చూస్తున్న 'పెళ్లికాని ప్రసాద్'ల చిట్టా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో మళ్లీ కన్యాశుల్కం వచ్చినా ఆశ్చర్యం ఉండదేమోననే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొడుకే పుట్టాలని కోటి దేవుళ్లకు మొక్కుకున్న తల్లిదండ్రులు.. ఇప్పుడా పుత్రరత్నానికి పెళ్లిసంబంధం కుదురాలని కన్పించిన దేవుళ్లతిందరినీ మొక్కుతున్నారు. అయినా ఏం లాభం.. రోజురోజుకూ తగ్గిపోతున్న లింగ నిష్పత్తి ఒక కారణమైతే.. అబ్బాయిల కంటే అమ్మాయిలు విద్యావంతులు కావడం మరో కారణమై యువకులను వేధిస్తోంది. బ్రహ్మచారులుగానే మిగిలిపోతామేమోననే బాధ వారిలో కనిపిస్తోంది. ఒకప్పుడు పెద్దలు చూసిన వరుడితో తలవంచి తాళి కట్టుకునే వధువులు ఉండగా ఇప్పుడా పరిస్థితి కానరావడంలేదు.. తనకు తగ్గట్టుగా ఉండటమే కాకుం డా తన విద్యార్హతకు సమానంగా వరుడు కూడా విద్యావంతుడు కావాలని కాంక్షించడం అబ్బాయిలకు ఓ సవాలుగా మారుతోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో అమ్మాయి అందంగా ఉండి ఆమె కుటుంబ సభ్యు లు మర్యాదస్తులుగా ఉంటే చాలు అనుకుంటున్నారు అబ్బాయి తరఫున కుటుంబీకులు.. దీంతో కట్నకానుకలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నా ఏం పర్వాలేదు.. పెళ్లి చేసి అమ్మాయిని తమ ఇంటికి సాగనంపితే.. అదే మాకు పదివేలు అన్నట్లుగా ఎదురుచూస్తున్నాయి అబ్బాయి తరఫున అనేక కుటుంబాలు. చదువుల్లో మా సత్తా ఏంటో చూపిస్తామని ఎంబీఏ, ఎంసీఏ, మెడికల్, డెంటల్ ఇలా అనేక రకాల కోర్సుల్లో చేరుతున్న అమ్మాయిలు అబ్బాయిలకంటే ప్రతిభను కనబరుస్తూ దూసుకుపోతున్నారు. దీంతో అబ్బాయిలు చదువులో వెనుకంజలో పడిపోవడం గానీ మధ్యలో ఆపేయడం జరుగుతుండటంతో పెళ్లిసంబంధాలు కుదుర్చుకోవడం తల్లిదండ్రులకు సమస్యగా పరిణమిస్తోంది. అబ్బాయి చూడ్డానికి ఆరడుగుల అందగాడైనా చదువులో రెండాకులు వెనుకబడితే చాలు ఏడడుగులు నడిచేందుకు అమ్మాయిలు నిర్మొహమాటంగా రిజెక్ట్ కొట్టేస్తున్నారు. ఫలితంగా నిత్యం పెళ్లికాని ప్రసాదుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది.

అమ్మాయికి తగ్గ అబ్బాయి దొరకడాయె..

ఓ వైపు అమ్మాయికి తగ్గ ఈడు జోడుకు సరిపడే అబ్బాయిలు దొరకడం లేదనే సమస్యలను ఎదుర్కొంటున్న అమ్మాయి తల్లిదండ్రులకు గత ఐదారేళ్లుగా మరో కొత్త సమస్య వెంటాడుతోంది. ఉన్నతంగా ప్రొఫెషనల్ కోర్సు లు చదివే అమ్మాయిలు సాదా సీదా ఇంటర్ డిగ్రీ పూర్తి చేసిన అబ్బాయిలను ఇష్టపడటం లేదు. అబ్బాయి తరపు కుటుంబీకులు ఎంత ఆస్తిపరులైనా సరే ప్రొఫెషనల్ కోర్సును పూర్తి చేస్తేనే పెళ్లి సంబంధానికి ఒప్పుకునే పరిస్థితులు ప్రస్తుతం షరామామూలై పోతున్నాయి. ఇందుకోసం అమ్మాయిల డిమాండ్లను మ్యారేజ్ బ్యూరోల ముందు ఉంచుతున్నారు. దీంతో అబ్బాయిల్లో ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారి సంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య ఎక్కువగా ఉండటంతో చాలా మంది అబ్బాయిలు పెళ్లి కాని ప్రసాదులుగా మిగిలిపోతున్నారు.

సీన్ రివర్స్..

ఒకప్పుడు అమ్మాయి పెళ్లీడుకొచ్చిందంటే ఆమె తల్లిదండ్రులకు గుండెలపై కుంపటి మోసినంత భారం అనిపించేది. అమ్మాయికి తగ్గ అబ్బాయిని వెతకడం ఎంతో గగనమైపోతుండేది. మంచి గుణాలు ఉన్నవాడి కోసం.. ఉన్నత చదువులు చదివిన వాడి కోసం సంప్రదాయం గల కుటుంబం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉండేవి.

ఇవన్నింటిని మించి లక్షల కొద్ది కట్నకానుకల చెల్లించాలనే ఆందోళన అమ్మాయి తల్లిదండ్రులను వేధిస్తుండేది. కాని ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఉన్నత చదువులు చదవుతుండ టంతో అబ్బాయిలకు అమ్మాయిలు దొరకడం లేదు. దొరికినా ఉన్నతంగా చదివి ఉండటంతో అమ్మాయిల ఇళ్ల చుట్టే అబ్బాయి తల్లిదండ్రులు తిరుగుతున్నారు. కట్నకానుకలు ఇవ్వకున్నా పర్వాలేదనే ధోరణికి వచ్చేస్తున్నారు.

పెరుగుతున్న పెళ్లి వయస్సు..


వాస్తవానికి పెళ్లి వయసు అమ్మాయిలకైతే 18 ఏళ్లు.. అబ్బాయిలకైతే 21 ఏళ్లు నిండితే సరిపోతుంది. కాని ఇప్పుడు ఎవరూ అలా చేసుకోవడంలేదు. అమ్మాయిల్లో 25 ఏళ్లు, అబ్బాయిలైతే 30 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లిళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుండటంతో వివాహ వయస్సు పెరిగిపోతోంది. విద్యావంతుల కుటుంబాల్లో, పట్టణ ప్రాంతాల్లో అత్యధిక శాతం పెళ్లిళ్లు ఆలస్యంగా జరుగుతున్నట్లు మ్యారేజ్ బ్యూరోల ద్వారా స్పష్టమవుతోంది.

లింగ వివక్షతో తగ్గుతున్న అమ్మాయిల సంఖ్య

శాస్త్ర సాంకేతికత పెరిగిన కొద్దీ లింగ వివక్ష పెరిగిపోతోంది. ఆడబిడ్డ వద్దు.. కొడుకే కావాలనే ధోరణి సమాజానికి శాపంలా పరిణమిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం జనగామ జిల్లాలో 1000 మంది పురుషులు ఉండగా 972 మంది మాత్రమే స్త్రీలు ఉన్నారంటే ఈ సమాజపు భవిష్యత్ ప్రస్థానం ఎటువైపు పరుగులు పెడుతుందో అర్థమైపోతోంది.

పెళ్లి కోసం యువకుల మనోవేదన..

జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలోని ఓ గ్రామంలో జాతీయ రహదారికి పక్కనే సుమారు ఐదెకరాల వ్యవసాయభూమి ఉంది. రూ.కోట్లల్లో విలువ చేస్తున్నా.. అందమైన ఇళ్లున్నా చదువు సరిగా ఒంటబట్టకపోవడంతో ఇప్పుడా యువకుడికి పెళ్లికావడం చాలా కష్టతరంగా ఉంది. గడిచిన ఐదేళ్లుగా అనేక సంబంధాలు వచ్చినట్టే వచ్చి చేజారిపోతున్నాయి. ఇప్పుడతని వయస్సు 35 ఏళ్లు దాటాయి. తనకు ఇద్దరు తోబుట్టువులు ఉండగా చూస్తుండగానే వాళ్లకు పెళ్లిళ్లయిపోయాయి. కానీ తనకు మాత్రం పెళ్లికాకపోవడం పట్ల మనోవేదనకు గురవుతున్నాడో యువకుడు. ఇలాంటి వారు ప్రతీ గ్రామంలో ఐదు నుంచి పదిమంది వరకు ఉన్నారంటే అతిశయోక్తి కాదు.



గడ్డం సమ్మయ్యకు సన్మానం



గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న కేవీ రమణాచారి

దేవరుప్పుల, ఫిబ్రవరి 10: చిందు యక్షగాన కళాకారుడు, హంస అవార్డు గ్రహీత, కళారత్న, పద్మశ్రీ పురస్కానికి ఎంపికైన గడ్డం సమ్మయ్యను శనివారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో ప్రభుత్వ మాజీ సలహాదారుడు కేవీ రమణాచారి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిందు కళలకు పద్మశ్రీ అవార్డు రావటం హర్షనీయమన్నారు. అతే కాకుండా పద్మశ్రీ అవార్డు పొందిన వారికి ప్రభుత్వం ప్రతీ నెలా రూ. 25వేలు ఇవ్వటం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో గడ్డం వెంకటయ్య, ఉదయ్, హిమగిరి, మురళీకృష్ణ, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.


చికిత్స పొందుతూ ఆర్‌ఎంపీ మృతి

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 10: శివునిపల్లి గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ మారేడుపాక వెంకట్రాంనర్సయ్య (75) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్రాంనర్సయ్య వ్యక్తిగత పనుల కోసం శుక్రవారం తన బైక్‌పై హన్మకొండకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పల్లగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో రోడ్డు పక్కన గోతిలో ఎగిరిపడిన వెంకట్రాంనర్సయ్య తలకు, వెన్నులో బలమైన గాయాల య్యాయి. స్థానికులు 108వాహనంలో హన్మకొండలోని ప్రైవేట్ అసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీలలో ఖమ్మంలో జరిగే విద్యా, వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభలకు రాష్ట్ర ప్రభుత్వం 12వ తేదీకి ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సభలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, ఇతర వక్తలు, విద్యాధికారులు హాజరవుతారన్నారు. సభలను విజయవంతం చేయడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు.

విధుల్లో చేరిన సీఐ రాజు



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 10: స్టేషన్‌ఘన్‌పూర్ నూతన సీఐగా ముస్క రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు ఇక్కడి సీఐ సట్ల రాజుగౌడ్‌ను హైదరాబాద్ డీఐజీకి అటాచ్ చేశారు. అయన స్థానంలో మంచిర్యాల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా పనిచేస్తున్న ముస్క రాజును ఘన్‌పూర్‌కు బదిలీ చేశారు. శనివారం ఆయన విధుల్లో చేరారు. అనంతరం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝాను హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

జనగామ టౌన్, ఫిబ్రవరి 10: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి వెల్మినేటి సురేశ్, జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం జనగామ డీసీసీ కార్యాలయంలో చెట్కూరి కమలాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ వచ్చేలా పనిచేయాలన్నారు. సమావేశంలో దాసరి క్రాంతి, ప్రకాశ్ యాదవ్, బనుక ప్రభాకర్, ఎద్దు హరీశ్, అర్జున్, పడుగు రమశ్, బుర్ర నరేశ్, ఇండ్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

130 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

చిలుపూర్, ఫిబ్రవరి 10: మండలంలోని చిన్నపెండ్యాలలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. గ్రామ సమీపంలో ఉన్న రేఖా రైస్‌మిల్లులో 130 క్వింటాళ్ళ బియ్యాన్ని పట్టుకున్నామని విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. వాటిని సివిల్ సప్లయిస్ అధికారులకు అప్పగించి మిల్లును సీజ్ చేశామన్నారు. డీటీలు శ్రీనివాస్, దేవా మిల్లులో స్టాకు వివరాలను పరిశీలించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగ చోరీ

కొడకండ్ల ఫిబ్రవరి 10: మండలంలోని లక్ష్మక్కపెల్లి గ్రామ పరిధిలోని జేత్యా తండాలో ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉండే రాగి తీగను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దాని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, ఈ మేరకు పోలీసలకు ఫిర్యాదు చేశామని ఏఈ రాములు తెలిపారు.

అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు: సీపీఐ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 10 : అక్రమ అరెస్టులతో భూ పోరాటాన్ని ఆపలేరని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్ల క్రితం సీపీఐ పోరాటంతోనే మండలంలోని కోనాయిచలం శివారులోని 161/సి /2 సర్వే నంబరులో ఉన్న 26 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమి వెలుగులోకి వచ్చిందని, ప్రస్తుతం ఆ భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో రైతులతో కలిసి పోరాడుతున్న తమపై అధికారులు కేసులు పెట్టి అరెస్ట్ చేయించడం అక్రమమంటూ ఖండించారు. సీపీఐ నేతలపై కేసులు, అరెస్టులకు భయపడబోమని, ప్రభుత్వ భూములను పరిరక్షించి పేదలకు పంపిణీ చేసే వరకు పోరాడతామని రమేశ్ స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు ముసలయ్య, రడపాక కరుణాకర్, యాకయ్య, కుమారస్వామి, చింత మల్లయ్య, ఎడ్ల వెంకటనర్సు, శ్రీను, రెడ్యా, శ్రీకాంత్, దశ్రు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు



నక్కవానిగూడెం గ్రామ కమిటీని అభినందిస్తున్న సమన్వయకర్తలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10: మండలంలోని మూడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటుకాలపల్లి గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులుగా మ్యాక కిష్టయ్య, జేరిపోతుల రాజు, యూత్ అధ్యక్షుడిగా జేరిపోతుల రాంబాబు, మహిళా అధ్యక్షురాలిగా దూడల పద్మను నియమించారు. నక్కవానిగూడెం అధ్యక్షకార్యదర్శులుగా బోడపట్ల ఐలయ్య, కొయ్యడ శ్రీనివాస్, నారాయణపూర్ అధ్యక్షులుగా పరిదే శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశాలకు హాజరైన సమన్వయ కమిటీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పని సరిగా గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కమిటీలు కృషి చేయాలన్నారు. రానున్న ఎంపీ, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్‌రెడ్డి, నల్లగోని బాలకిషన్‌గౌడ్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మసూద్, జంగిటి నరేష్, బండకింది హరిబాబుగౌడ్, వేణువందన, నూకల బాల్‌రెడ్డి, రామిని మదన్, చెరుకూరి శ్రీనివాస్, ఆరుగొండ పర్శరాములు, బత్తిని వెంకటేశ్‌గౌడ్ జంగిలి స్వామి తదితరులు పాల్గొన్నారు.

జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు



లింగంపల్లిలో వన దేవతలకు పూజలు చేస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

చిలుపూర్, ఫిబ్రవరి 10 : ఈ నెల 21 నుంచి లింగంపల్లిలో జరిగే మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు సూచించారు. శనివారం లింగంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆయన ఇన్‌చార్జి ఈవో చిందం వంశీతో కలిసి వన దేవతలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు సంబంధించి ట్రాఫిక్ సమస్య రాకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు ప్రతీఒక్కరు సహకారమందించాలని కోరారు. అంతకుముందు చిలుపూర్ గుట్ట బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏసీపీ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనగామ రూరల్ సీఐ (రఘునాథపల్లి) శ్రీనివాస్‌యాదవ్, ఎస్సై బొల్లం వినయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్ రెడ్డి, కండ్లకోలు బాలరాజు, ఎంపీటీసీ కంకటి రాజన్న, గాజుల రజని, గొడుగు రవి, కరుణాకర్, మంద సిద్దులు, తౌటి రమేష్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ..

జాతర ప్రాంగణంలో శనివారం గ్రామస్థులతో కలిసి ఇన్‌చార్జి ఈవో చిందం వంశీ వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 21 నుంచి జరిగే వన దేవతల జాతరను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కంకటి రవిందర్, కంకటి రాజన్న, మోతె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన



తహసీల్దార్ కార్యాయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

తరిగొప్పుల, ఫిబ్రవరి 10: తప్పుడు ధృవ పత్రాలు సమర్పించి తాము సేద్యం చేసుకుంటున్న భూమిని అక్రమంగా పట్టాచేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బాధిత రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన కావటి సిద్దులు, వెంకటసిద్దులు, రాజు, బొల్లబోయిన సిద్దయ్య, కనుకయ్య మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 146లో తమ స్వాధీనంలో ఉన్న 5-11 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన బాషబోయిన రమేష్, వెంకయ్య తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో నిరసనకు దిగామన్నారు. ఇదే విషయమై ఆరోపణలు ఎదుర్కొంటున్న బాషబోయిన రమేష్, వెంకయ్యను వివరణ కోరగా.. తాము ఎవరి భూమిని పట్టా చేసుకోలేదని, వారే తమ పట్టాభూమిని కబ్జా చేసుకుని తమని ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.

ఆక్రమిత కాల్వల పునరుద్ధరణ

లింగాలఘణపురం, ఫిబ్రవరి10: మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో అనేక ఏళ్లుగా చెరువు కాలువను రైతులు ఆక్రమించుకోగా గ్రామస్థుల ఫిర్యాదుతో తహసిల్దార్ వినయలత చొరవతీసుకుని శనివారం కాలువను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమైన తహసిల్దార్ చెరువు శిఖాన్ని గానీ, చెరువు కాల్వలను గానీ ఆక్రమించుకుని సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొద్దిమంది రైతుల స్వార్థం కారణంగా గ్రామంలో పంట పొలాలకు నీళ్లు పారకుండా ఉండటమే కాకుండా మురుగునీరు బయటకు వెళ్లకుండా గ్రామంలో దుర్గంధం తయారైందన్నారు. దీంతో జేసీబీ సాయంతో కాలువలను పూర్తిగా పునరుద్ధరణ చర్యలు చేపట్టడంతో తహసిల్దార్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, మాజీ సర్పంచ్ పెండ్లి దేవేంద్రమోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బోయిని శిరీషరాజు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



గురుకుల పాఠశాలలో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ

పాలకుర్తి, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలల్లో జిల్లా పరిషత్ నిధులతో శనివారం జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జెడ్పీ నిధులు రూ.3 లక్షల వ్యయంతో వీటిని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుష్పలీల, ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మీ, నవీన, మాజీ సర్పంచు యాకాంతరావు, కార్యదర్శి వెంకటాచారి, బీఆర్ఎస్ నాయకుడు నవీన్ పాల్గొన్నారు.

డేటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి



చిన్నపెండ్యాలలో డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి

చిలుపూర్, ఫిబ్రవరి 10: మహాలక్ష్మి పథకానికి సంబంధించి గ్రామాల్లో చేపడుతున్న గ్యాస్ కనెక్షన్ నంబర్ల డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) రంగాచారి అధికారులను ఆదేశించారు. శనివారం చిన్నపెండ్యాల, రాజవరం తదితర గ్రామాలను సందర్శించిన ఆయన క్లస్టర్ ఇన్‌చార్జి అధికారి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో శ్రీపాద మధుసూదన్‌తో కలిసి డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తు ఫారాల్లో తప్పులు దొర్లాయని, వాటన్నిటికీ సత్వరమే ఆన్‌లైన్‌లో సవరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో మోహన్‌రావు, పంచాయతీ సెక్రటరీలు శశిధర్ రెడ్డి, ఎం.హైమావతి, వీవోఏలు రాధిక, కవిత, ఇల్లందుల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచులకు ఘన సన్మానం



మాజీ సర్పంచులను సన్మానిస్తున్న జడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ సావిత్రి

దేవరుప్పుల, ఫిబ్రవరి 10: ఇటీవల పదవీ విరమణ చేసిన మండలంలోని 32 మంది సర్పంచులను శనివారం మండలపరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ పల్లా భార్గవి, ఎంపీపీ బస్వ సావిత్రి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో పల్లెలను అభివృద్ధి చేయటంలో సర్పంచులు కీలకభూమిక పోషించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు బస్వ మల్లేశం, కొల్లూరు సోమయ్య, చింత రవి, వంగ అర్జున్, జోగేశ్వర్, విజయ్‌కుమార్‌రెడ్డి, రాఫేల్‌రెడ్డి, మహేష్, హన్మంతు, ఏల సోమసుందర్, మేకల సంపత్, నవీన్‌నాయక్, కృష్ణమూర్తి, నర్సింహులు, ఆశాజ్యోతి, రామ్‌సింగ్, సోమనర్సయ్య, వంగ వెంకటేశ్వర్లు, రత్నాకర్‌రెడ్డి, ఆంజనేయులు, తిరుమలేష్, కిష్టయ్య, వెంకన్న, యాఖూబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10: విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. జిల్లా కేంద్రంలోని హరిజనకాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయుడు సీర్మాల రాములు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రాంచందర్ అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత బయటపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.